RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 192 పేజీలు - 08 వెల - 02/- బుధవారం 04 జూన్ 2025

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)



## ఐపిఎల్ విజేత ఆర్‌సిబి

- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
- 18 వ సీజన్‌లో తీరిన బెంగళూరు కల
- ఫైనల్‌లో తడబడ్డ పంజాబ్
- ఆర్‌సీబీ ఖాతాలో తొలి టైటిల్
- రాణించిన బెంగళూరు బౌలర్లు
- తుది మెట్టుపై కింగ్స్ బోల్తా
- 18 ఏండ్ల కోహ్లీ నిరీక్షణ ఫలించిన వేళ

# 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

- వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు
- వర్షాకాల సన్నద్ధతపై సిఎం రేవంత్ సమీక్ష



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 3:** అనుకున్న సమయానికంటే ముందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు

వివరాలు 2లో




# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

- ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్
- రాహుల్ గాంధీ విమర్శలు



**అక్షర వేదం/భోపాల్, జూన్ 03 :** ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ–ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని

వివరాలు 2లో



# రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 3:** తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న

వివరాలు 2లో

# రైతులకు రక్షణగా భూ భారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యంత పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి





# కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

- నిరసనగా నేడు జాగృతి మహాధర్నా

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్3:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో

వివరాలు 2లో

# అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

- వారికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుంది
- అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం
- అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే
- మంచి మార్పు దిశగా విద్యార్థులు కృషి చేయాలి
- డాలస్ పర్యటనలో విద్యార్థులతో కెటిఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్3:** అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యా ర్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితో పాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవు తుందన్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకు న్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులు కోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు– ఇక్కడి పరిస్థితులను

వివరాలు 2లో

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

- దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 3:** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుంద న్నారు. మంగళవారం హైదరాబాద్‌లో

వివరాలు 2లో

# రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు కీలక అంశలపై చర్చించే అవకాశం



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్3:** తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది.

వివరాలు 2లో



# ఐపిఎల్ విజేత ఆర్‌సిబి

- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
- 18 వ సీజన్‌లో తీరిన బెంగళూరు కల
- ఫైనల్‌లో తడబడ్డ పంజాబ్
- ఆర్‌సీబీ ఖాతాలో తొలి టైటిల్
- రాణించిన బెంగళూరు బౌలర్లు
- తుది మెట్టుపై కింగ్స్ బోల్తా
- 18 ఏండ్ల కోహ్లీ నిరీక్షణ ఫలించిన వేళ

ఐపీఎల్ ట్రోఫీ కోసం 18 ఏండ్లుగా వేచి చూస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కల ఎట్టకేలకు నెరవేరింది. రెండు నెలల పాటు పదిజట్లతో సాగిన ధనాధన్ సమరంలో ఒక్కో మెట్టు అధిగమిస్తూ, ఎదురైన సవాళ్లను దాటుకుంటూ ఫైనల్ చేరిన ఆర్‌సీబీ.. 18వ సీజన్‌లో తమ టైటిల్ కలను నెరవేర్చుకుంది. ఐపీఎల్‌లో ప్రతి సీజన్ ఆరంభానికి ముందు 'ఈ సాలా కప్ నమ్దే' అంటూ హంగామా చేసే అభిమానుల ఆశలను నెరవేర్చుతూ టైటిల్‌ను తొలిసారి ముద్దాడింది. సీజన్ ఆసాంతం దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్‌కు మరోసారి ఆఖరి మెట్టుపై నిరాశ తప్పలేదు. బంతితో పాటు బ్యాట్‌తోనూ విఫలమైన ఆ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

## ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

## రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాలి వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామ జిల్లా వడ్లకొండలో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)



తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

(మొదటి పేజీ తరువాయి)

ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్‌ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యతం పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి



**అక్షర వేదం/ఖమ్మం,జూన్3:** రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్‌ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్‌ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్‌ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికా లోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూని వర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీ-ఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.



## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న డిప్యూటీ తహశీల్దార్ అలీవేలు మంగమ్మ

**అక్షర వేదం/ధరూర్/గద్వాల:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలో ఉన్న నీలహళ్లి గ్రామంలో నేడు రెవెన్యూ సదస్సు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన రెవెన్యూ చట్టం,భూభారతి అమల్లో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించామని డిప్యూటీ తహసిల్దార్ అలీవేలు మంగమ్మ తెలిపారు.ధరణి,కి బదులుగా భూ భారతి అందుబాటులోకి వచ్చిందని ఈ సదస్సులో రైతులకు భూ సమస్యల గురించి అవగాహన కల్పించమన్నారు.భూ సమస్యలపై రైతుల నుంచి పలు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,రైతు సంఘాల నాయకులు,రైతులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## గుక్కెడు నీటి కోసం ప్రాణాలతో చెలగాటం..!



**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి, జూన్3:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల కేంద్రంలో నీటి కొరత ప్రజలను తీవ్రంగా వెంటాడుతోంది. మిషన్ భగీరథ పథకంలో నీటి సరఫరా అంతరాయం ఏర్పడటంతో, ధరూర్ గ్రామంలో వాస్తవిక దాహం మానవుల సాహసాన్ని పరీక్షిస్తోంది.తాగడానికి నీరు లేక, గ్రామస్తులు వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి బిందెలతో నీటిని తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రాణాలకు ప్రమాదకరం అయినప్పటికీ, "బిందె నీటి కోసం" వారు ప్రాణాలను పణంగా పెట్టే పరిస్థితికి చేరుకోవడం బాధాకరం. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఈ దుర్స్థితిని ఎదుర్కొంటున్నారు. తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామ ప్రజల విన్నవింపు.జీవితానికి నీరే ఆధారం అది అందుబాటులో లేకపోతే మనుగడే ప్రశ్నార్థకం..!

## మునిమోక్షం వెంకట్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే

**అక్షర వేదం/మహబూబ్ నగర్/జూన్ 03:** సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిమోక్షం వెంకట్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని, హన్వాడ మండలం ఇబ్రహింబాద్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముని మోక్షం వెంకట్ రెడ్డి శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, చెన్నయ్య, లింగం నాయక్ , సత్యా రెడ్డి, స్వరూప రెడ్డి, షబ్బీర్ హుస్సేన్, గంగిరెడ్డి, యాదిరెడ్డి, రఘు దాసరి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# అలంపూర్ ఆలయ క్షేత్రం సమస్యల వలయం

- ఐదవ శక్తి పీఠానికి భారీగా విరాళలు,వసతులు మాత్రం శూన్యం
- ఆలయనిక రోజు పదుల సంఖ్యలో భక్తులు అన్నప్రసాదం ఆధ్వనం.
- ప్రసాద్ స్కీమ్ క్రింద ఆధునతన భవనాలు అందుబాటులోకి ఎన్నాడో..?





**అక్షర వేదం/అలంపూర్/జూన్ 03:** అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ జోగులాంబ గద్వాల జిల్లాగా నూతన జిల్లా ఏర్పాటు తర్వాత పూర్తి స్థాయిలో ప్రచారంలోకి వచ్చి జోగులాంబ అమ్మవారికి మరింత ఆదరణ పొందుతూ వచ్చిందనడం ఎలాంటి సందేహం లేకపోలేదు.18 శక్తిపీఠలలో 5వ శక్తిపీఠం జోగులాంబ అమ్మవారు ఇక్కడ విరాజిల్లడం విశాలమైన స్థలం కల్గియుండటం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెండటానికి అనేక అవకాశాలు ఉన్నప్పటికీ నాయకులు వైపల్యం దక్షిణ తెలంగాణను నాటి ముఖ్యమంత్రి నుండి నేటి ముఖ్యమంత్రి వరకు అభివృద్ధికీ ఆమడదురం చేస్తూ వస్తున్నారు.స్థానిక నాయకులు వైపల్యం కూడ లేకపోలేదు.ఎస్సి రిజర్వ్ కావడం కూడ ఇందుకు ఒక కారణంగా మేధావులు చెబుతున్నారు.అలంపూర్ ఆలయ క్షేత్రంను దక్షిణ కాశిగా పిలవడం ఇక్కడ బ్రహ్మ దేవుడు క్షేత్ర పాలకుడుగా ఉండటం ఇక్కడ ప్రసిద్ధి,ఇక్కడ అనేక దేవాలయలు ఉన్నప్పటికీ వాటిని పూర్వస్థితిలోకి తీసుకురాలేకపోతున్నారు.చాల దేవాలయలు జీర్ణ స్థితిలో ఉడటం భక్తులకు నిరాశను కల్గిస్తుంది.అనేక రాష్ట్రల నుండి భక్తులతో పాటు ప్రముఖులు సైతం భారీగా విరాళాలు అందజేస్తున్న, విరాళాలు ఆలయ అభివృద్ధికీ దోహదపడకుండా పక్కదారి పడుతున్నాయని అనేక కథనలు ఈ మద్యే వార్తలో చూశాం,భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వస్తుండగా అన్నప్రసాద భవనం 40 మందికీ సరిపడే విధంగ ఉండటం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది.ప్రసాద్ స్కీమ్ క్రింద కేంద్ర ప్రభుత్వం నూతన భవనాలను ప్రధాన మంత్రి పరిచ్యూవల్ గా ప్రారంభం చేసినప్పటికి నేటికీ అందుబాటులోకి రాకపోవడం కోసమేరుపు,ఏది ఏమైనా 5 వ శక్తి పీఠంను దృష్టిలో పెట్టుకొని ఆలయ సిబ్బంది,ఆలయ అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

## తమ భూమిని పాస్ బుక్కులో ఎక్కించాలని ప్రజాభవన్‌కు వెల్లిన వృద్ధ రైతు




**బచ్చన్నపేట,జూన్ 03(అక్షరవేదం):-**మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన ఓ వృద్ధ రైతు మంగళవారం తన భూమిని పాస్‌బుక్లో ఎక్కించాలని కోరుతూ హైద్రాబాద్‌లో ప్రజాభవన్కు వెల్లి ధరఖాస్తు చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన తప్పట్ల పోశయ్యకు గ్రామంలో ఉన్న భూమికి పాత పాస్ పుస్తకం ఉంది. 2004 నుంచి బచ్చన్నపేట తహసిల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే వారు లేరని వాపోయారు. తన భూమి నుంచి ఆఫీసు వరకు పాదయాత్ర చేసిన ఎవ్వరూస్పందించలేదన్నారు.పాసుపుస్తకం ఇస్తామన్న ముగ్గురు తహసిల్దార్లు బదిలీ అయి వెల్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కూడ దళితులకు న్యాయం జరుగడం లేదని అన్నారు. సర్వే నంబర్ 180, 161 సర్వే నంబర్లలో సుమారు ఎనిమిది ఎకరాల భూమి ఉన్నా, అధికారుల వద్దకు వెల్లితే పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అందుకే విసుగు చెంది హైద్రాబాద్లో ప్రజాభవన్లో ధరఖాస్తు చేసుకున్నానని వెల్లడించారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి పూర్తి విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆ వృద్ధ రైతు కోరుతున్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

- సహాయ నిధి చెక్కులను అందజేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల/జూన్ 03:** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అన్నారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని గట్టు,మల్దకల్ మండలాల లోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సరితమ్మ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.ఈ నేపథ్యంలో మల్దకల్ మండలం అమరవాయి గ్రామానికి చెందిన పద్మమ్మ 56,000/మద్దెలబండ డోలు ఆంజనేయులు 32,000/గట్టు మండలం అరగిద్ద తలారి నర్సింహులు 44,000/ బస్వాపూరం సంగీత 30,500/ అంతంపల్లి తోలు జ్యోతి 10,500/ లింగాపురం సుకుమార్ 22,000/ ముచ్చోనిపల్లి పవిత్ర 20,000/- వీరేష్ 12,000/ మిట్టదొడ్డి సంకటి తిమ్మక్క14,000/మొత్తం 2,41,000/రూపాయల చెక్కులను నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అందజేశారు.చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం.రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు,సీనియర్ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డిటిడిసి నర్సింహులు,మాచర్ల వెంకటస్వామి గౌడ్,అరగిద్ద బాలకృష్ణ నాయుడు,ధోని ఆంజనేయులు,సీసాలు వెంకట్ రెడ్డి,పాతపాలెం ఆనంద్ గౌడ్ తదితరులుపాల్గొనడం జరిగింది



# ధరూర్ మండలంలో నీటి సమస్య...

- కోత్త పాలెం తండాలో మిషన్ భగీరథ నీరు లేక ప్రజల ఆవేదన



**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి జూన్3:** ధరూర్ మండలంలోని కోత్త పాలెం తండా ప్రజలు గత ఐదు రోజులుగా తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే తాగునీరు పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఐదు రోజులుగా మా తండాకు నీటి బిందె కనిపించలేదు. రోజూ రెండు కిలోమీటర్లు నడుచుకుని పోలం దగ్గర బోరు దగ్గరికి వెళ్లి నీరు తెచ్చుకుంటున్నాం,అని వాపోతున్నారు తండా వాసులు.తండాలో బోరు లేనందున ప్రతిసారి పొలాల దారిలో వెళ్తే, ముసలివారు, పిల్లలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."ఇప్పటికైనా మిషన్ భగీరథ నీరు అందుబాటులోకి రావాలి. లేకపోతే తండాలోనే బోరు వేయించాలని మేము కోరుతున్నాం," అని వృద్ధులు తెలిపారు.ప్రజలు చేస్తున్న విజ్ఞప్తిని పాలకులు, నీటి శాఖ అధికారులు గమనించి తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## జర్నలిస్ట్ పిల్లలకు విద్యా రంగంలో రాయితీ: మహబూబ్ నగర్ డిఈఓ చొరవ

**అక్షర వేదం/మహబూబ్ నగర్, జూన్ 3:** అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో రాయితీతో కూడిన విద్యను అందించాలన్న డిమాండ్‌కు ప్రకాశవంతమైన పరిష్కారం లభించింది. ఈ మేరకు మహబూబ్ నగర్ జిల్లా విద్యాధికారి డిఈఓ ప్రవీణ్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఆధ్వర్యంలో డిఈఓ మే 26న కలిసి ప్రత్యేక విజ్ఞప్తి చేయగా, సానుకూలంగా స్పందించిన ఆయన, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం:ఒక జర్నలిస్ట్ పిల్లవాడికి పూర్తిగా ఉచిత విద్య రెండో పిల్లవాడికి 50% ఫీజు రాయితీ అంతేకాకుండా, త్వరలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ ఉత్తర్వులను అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని డిఈఓ గారు హామీ ఇచ్చారు.**అవశ్యమైన సమాచారం సమర్పించాలి** ఫీజు రాయితీ పొందాలంటే జర్నలిస్టులు డిఈఓ జారీ చేసిన ఉత్తర్వు కాపీతో పాటు, అక్రిడిటేషన్ నెంబర్, పిల్లలు చదువుతున్న పాఠశాల వివరాలతో డిఈఓ కార్యాలయం నుంచి ఒక ప్రత్యేక లెటర్ తీసుకుని సంబంధిత పాఠశాలలో సమర్పించాలి.**ప్రెస్ క్లబ్ ధన్యవాదాలు** పురస్కరించుకుని మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ నరేంద్ర చారీ మాట్లాడుతూ, "పత్రికా వృత్తి వారసులకు విద్యా అవకాశాలను కల్పించేందుకు డిఈఓ ఈ నిర్ణయం అత్యంత అభినందనీయం," అన్నారు. అలాగే, ప్రైవేట్ కాలేజీల్లోనూ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ అందించేందుకు డి ఐఈ ఓ ను కలుసుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర చారీ, జనరల్ సెక్రటరీ నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు చింతకాయల వెంకటేష్, జాయింట్ సెక్రటరీ సతీష్ కుమార్,ఈసీ సభ్యులు రవికుమార్, రమణ, రామకొండ, సీనియర్ జర్నలిస్టులు రవీందర్ రెడ్డి, కిషోర్ కుమార్, వెంకటేశ్వర్ రావు,జమాల్‌పూర్ నాగరాజు, బందగీ గోపి పాల్గొన్నారు.

## జన హృదయ నేత తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

- బి.ఆర్.ఎస్.వి.రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కో,ఆర్డినేటర్ కురువ పల్లయ్య



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి వర్యులు,తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి హరీష్ రావు జన్మ దినం సందర్భంగా కేక్ కట్ చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ, హరీష్ రావు తెలంగాణ ఉద్యమంలో తన తెగును ప్రదర్శించి రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ బాటలో నడిచిన యోధుడు.సాధించిన తెలంగాణలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా కాళేశ్వరం నిర్మాణంలో కీలక పాత్ర పోషించి సాగునీటి రంగంలో అద్భుతాలను సృష్టించాడు.ఆరోగ్య శాఖ మంత్రిగా ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణ ప్రజలు మెచ్చే విధంగా ముందుకు సాగిన నాయకుడు హరీష్ రావు నేడు ప్రతిపక్షంలో కూడా ప్రతిక్షణం ప్రజా పక్షమై పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసాలపై ప్రజల పక్షాన యుద్ధం చేస్తున్న ధీరోదాత్తుడు హరీష్ రావు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు పులికల్ రామాంజనేయులు,రాజు,చిన్న, మాగబుల్ పాషా,కుర్వ రామాంజనేయులు,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్‌కి వినతి

- పత్రం అందజేసిన మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్. రామచంద్రారెడ్డి



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం కింద వివిధ చేతి వృత్తుల వారు ఆన్లైన్లో పేరు నమోదు చేసుకోవడం జరిగింది.కొంతమందికి ట్రైనింగ్ సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగింది.కానీ వారికి బ్యాంకుల నుండి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరియు కొన్ని మండలాల,లో గ్రామ కార్యదర్శి మాకు లాగిన్ కాలేదని అర్జి ధరలకు చెప్పడం జరుగుతుంది.కావున పై సమస్యలు దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం సక్రమంగా అమలయ్యే విధంగా చూడగలరని నేడు జిల్లా ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ కి వినతి పత్రం ఇచ్చిన మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి.ఈ కార్యక్రమంలో గద్వాల కు పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,బిజెపి నాయకులు సంజీవ రెడ్డి,డబ్బిలేటి నరసింహ,మండల అధ్యక్షులు గోపాల కృష్ణ,శేషి ల్,నాగరాజు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# టియుసిఐ జిల్లా మహాసభ జయప్రదం చేయండి..

● కార్మిక హక్కుల రక్షణగా జరిగే మహాసభలో పాల్గొనండి: రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్



అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 03: గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ మాట్లాడుతూ.. కార్మిక ఉద్యమాలకు పోరాటాలకు నడిగడ్డగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం నిలిచిందన్నారు. కార్మిక వర్గ నాయకత్వం ఇక్కడ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకోని జిల్లా వ్యాప్తంగా ఎన్నో కార్మిక రంగాలకు విస్తరించడానికి దోహద పడ్డాయని, గత 4 దశాబ్దాలుగా ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న, వివిధ రంగాల కార్మికుల్ని కూడగట్టి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, ధర్నాలు సమ్మెలు చేసి కార్మిక వర్గానికి అండగా నిలబడి ఎన్నో విజయాలు సాధించామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను కుదించి 29 చట్టాలను సవరించే నాలుగు కోడ్లుగా మార్చి పెట్టుబడిదారులకు, అనుకూలంగా చట్టాలను రూపొందించడం వల్ల ఎనిమిది గంటల పని చేస్తున్న కార్మిక వర్గం రానున్న రోజుల్లో 12 గంటలు పని చేసేటట్లు చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో శ్రమజీవులను పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చబోతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చిన కార్మిక వర్గ శ్రేయస్సు కోసం టియుసీఐ కార్మిక సంఘం వివిధ రాష్టాలలో నిర్మాణమై కార్మికులకు నాయకత్వం వహిస్తూ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్నది. జిల్లాలో భవననిర్మాణం, గ్రామ పంచాయతీ, రైస్ మిల్, గ్రామీణ హమాలీ, మార్కెట్ హమాలీ, మిషన్ భగీరథ, కెజీబివి, మధ్యాహ్న భోజనం తో పాటు వివిధ రంగాలలో పని చేసే కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి జిల్లాలో కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు కోసం, ఎన్నో సమరశీల పోరాటాలు నిర్వహించిన ఈ నేపథ్యంలో ఈనెల 8వ తేదీన గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో టియుసిఐ పెద్దపెల్లి జిల్లా ప్రథమ మహాసభను నిర్వహించనున్నామని ఆయన పేర్కొన్నారు. అన్ని రంగాల కార్మికులు హాజరై మహాసభలు జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, కలువల రాయమల్లు, తూళ్ల శంకర్ మాటేటి పోశం పాల్గొన్నారు.

# మల్దకల్ మండలంలోని పాల్వాయి, శ్యాసంపల్లి గ్రామాల్లో భూభారతి దరఖాస్తుల స్వీకరణ



అక్షర వేదం/మల్దకల్, జూన్ 3: పాల్వాయి మరియు శ్యాసంపల్లి గ్రామాల్లో నేడు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడింది. రెవెన్యూ అధికారులు రైతుల నుండి భూమికి సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూ స్వామ్య హక్కుల సరిచూడడంలో రైతులకు అనేక లాభాలు కలుగుతాయన్నారు. భూ వివాదాల పరిష్కారం కోసం అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రైతుల సమస్యలను సవ్యంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు, యువకులు, రైతులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణంలో మార్నింగ్ వాక్ ఎమ్మెల్యే



అక్షర వేదం/వనపర్తి: వనపర్తి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి పానగల్ రోడ్డు గల రోడ్డు విస్తరణ బాధితులను వనపర్తి పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణ కోసం సహకరించాలని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నరు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గతంలో రోడ్డు విస్తరణ బాధితుల సమస్యలను పట్టించుకోకుండా నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేశరు గత పాలకులు మాట ఇచ్చి మాట తప్పారని అని బాధితులు వాపోయారు. రోడ్డు విస్తరణలో భాగంగా పెండింగ్ లో ఉన్న లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మాట ఇచ్చి మోసం చేశారని బాధితులు పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ బాధితులు కు గత పాలకులు ఒక్క ఇంట్లో ఇద్దరు లేక ముగ్గురు కుమారులు ఉంటే ఒకరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి మిగతా ఇద్దరికీ ఇవ్వలేదన్నారు అలాంటి వారు మా దృష్టికి తీసుకు వచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చినవారికి మూడో ఫ్లోర్లో ఇచ్చి ఇచ్చినందుకు బాధితుల తల్లిదండ్రులుకు మూడో ఫ్లోర్ కు ఎక్కడానికి ఇబ్బందిగా ఉందా అని రోడ్డు విస్తరణ బాధితులు పేర్కొన్నారు కొంతమంది బాధితులు మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వద్దు మాకు ప్లాట్ ఇప్పించండి మేము ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటామని ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రొసీడింగ్ పత్రాలు జారీ



అక్షర వేదం/చెన్నూరు మే03: మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూర్ మండలానికి చెందిన అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, స్థానిక ఎంపీడీవో, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పారిశుద్ధ్య కార్మికులకు ఆయుష్మాన్ హెల్త్ కార్డులు పంపిణీ

● సిబ్బంది సంక్షేమ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం: అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ



అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 03: రామగుండం ఎన్టిపిసి మిలీనియం హాల్ లో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో డ్రెయిన్ క్లీనర్ లుగా పని చేస్తున్న 18మందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులను ఆమె పంపిణీ చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్, నగర కమిషనర్ జె అరుణశ్రీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వచ్చే రూ 10 లక్షల రూపాయలకు అదనంగా ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ద్వారా మరో ఐదు లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందుకోవచ్చని తెలిపారు. త్వరలోనే మరికొంత మంది డ్రెయిన్ క్లీనర్లకు కూడా ఈ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థల సహకారంతో పారిశుద్ధ్య కార్మికుల కొరకు వైద్య శిబిరాలు కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఇ ఇ రామన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కుమార స్వామి, కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వివక్షకు గురవుతున్న సులబ్ కార్మికులకు న్యాయం చేయాలి..

● జూన్ 5న చలో కొత్తగూడెం విజయవంతం చేయండి: ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ పిలుపు.



అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 03: సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సులబ్ కాంప్లెక్స్ ల కార్మికులు వివక్షత గురవుతున్నారని కార్మికులకు కనీస చట్టబద్ధహక్కులు కల్పించే వరకు ఐఎఫ్టియు అండగా నిలబడుతుందని రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ పేర్కొన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ.. సింగరేణి సులభ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సులబ్ కాంప్లెక్స్ ల లో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు హక్కులు కల్పించకుండా శ్రమ దోపిడీకి వివక్షతకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎవరు చేయలేని మలమూత్ర తొలగించడంలో సఫాయి కరుణాచార్యులు చేస్తున్న సేవలను మానవత దృక్పథంతో చూడాలి, కానీ వారిని పూర్తి వివక్షతకు గురి చేస్తున్నారని, సింగరేణి లో కనీస వైద్య సౌకర్యం కల్పించలేదని సింగరేణి యాజమాన్యం వివక్షత సులబ్ కార్మికుల పట్ల మానాలని వారికి రావలసిన కనీస చట్టబద్ధహక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జూన్ 5న సింగరేణి హెడ్ క్వార్టర్ కొత్తగూడెంలో జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, రాజేశం, సారయ్య, సాంబయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో విలీన గ్రామాలకు 40 శాతం నిధుల కేటాయింపుతో న్యాయం చేయాలి

● కలెక్టర్, ఎమ్మెల్యేకి అఖిలపక్ష ఐక్యవేదిక విన్నపం

అక్షర వేదం/వనపర్తి/జూన్ 03: విలీన గ్రామమైన రాజనగరం అమ్మ చెరువు కట్టను పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక. గత ప్రభుత్వంలో చేపట్టిన చెరువుల పునరుద్ధీకరణ పనులు ఇంకా పూర్తి కాలేదని, కట్ట పైనుండి వెళ్లే దారిలో బ్రిడ్జి కావాల్సి ఉందని దాని వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉందని, దానిని వెంటనే పూర్తి చేయాలని, కట్ట పై వెలిసిన టవర్ లైట్లు వెలగడం లేదని, మున్సిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్ పట్టించుకోవడంలేదని, పూర్తిగా ఫెయిల్ అయిందని, మున్సిపాలిటీ వారు ఆ కట్టపై ఎలాంటి శానిటేషన్ పనులు చేయడం లేదని, మురికి తుమ్మ చెట్లు వెలిసి రాత్రిపూట వెళ్లే ప్రయాణికులకు అలా ఆటంకం కలిగిస్తున్నాయని పాములు తిరుగుతున్న సమయంలో ప్రజలు ప్రయాణిస్తుంటారని వారికి ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. వెంటనే లైట్లను రిపేర్ చేసి వెలిగించాలని, మురికి తుమ్మ చెట్లను కొట్టేసి శానిటేషన్ చేయాలని, ఊరికి దూరంగా ఉన్న 12వ వార్డు రాజనగరాన్ని మున్సిపాలిటీ పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదు కనుక కమిషనర్ కి కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని, అలాగే విలీన గ్రామాలైన మర్రికుంట, శ్రీనివాసపురం, నాగవరం, రాజనగరం, జంగమయ్య పల్లి వార్డులను అభివృద్ధి చేయాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ తో పాటు పట్టణ అధ్యక్షుడు రామస్వామి, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, కురుమూర్తి, శివకుమార్, గుంట్ల వెంకటేష్, రాజు, కృష్ణయ్య, శ్రీనివాసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# రెండో రోజు చేరుకున్న లారీ యజమానుల రిలే నిరాహార దీక్ష

అక్షర వేదం/మంచిర్యాల మే 03: మంచిర్యాల జిల్లా నస్పూర్ లోని సిసిఐ గోదాం వద్ద కోల్ బెల్ట్ ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఇతర రాష్ట్రాల లారీలు తెప్పించి స్థానికంగా ఉన్న లారీ ఓనర్ల పొట్ట కొడుతున్న సిసిఐ అధికారులు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోల్ బెల్ట్ ఏరియా పరిధిలో స్థానికంగా ఉన్న లారీలకు మాత్రమే లోడింగ్ చేపట్టే చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. లేనిపక్షంలో ఈ దీక్షను ఇంకా ఉదృతం చేసి మాకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని అన్నారు.

# పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



అక్షర వేదం/వనపర్తి/జూన్ 03: డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపీసీ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్ వనపర్తి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు. ఆహ్వానం మేరకు పెబ్బేరు మండలంలో పెంచకలపాడు గ్రామానికి చెందిన కేశన్న నాయిని రాజశేఖర్ వారి ఆహ్వానం మేరకు తన కూతురి స్నేహ పుట్టు చీర కార్యక్రమానికి పాల్గొని చిన్నారి స్నేహను ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు జనుంపల్లి మహేశ్వర్ రెడ్డి సాయి రెడ్డి సుగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా చైర్మన్ దేవన్న యాదవ్, పాతపల్లి చంద్రశేఖర్ పి అనిల్ జక్కుల సురేష్ ఆజన్న ఆంజనేయులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి కీలకం: జిల్లా కలెక్టర్



అక్షర వేదం/జోగులాంబ గద్వాల/ప్రతినిధి జూన్ 03: జోగులాంబ గద్వాల జిల్లా గ్రామ స్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి కీలకంగా మారుతోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల్ మండలం అనంతపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొని భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ, రిజిస్ట్రార్లు, దరఖాస్తు దారులకు ఇస్తున్న రశీదు, ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి, అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. వారి భూ, సంబంధిత సమస్యలు అడిగి తెలుసుకుని, పరిష్కార మార్గాలపై సూచనలు ఇచ్చారు. అధికారులకు తగిన మార్గదర్శకాలు తెలియజేసి, సమస్యలు వేగంగా పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. భూ భారతి కార్యక్రమం ద్వారా గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి భూమి సంబంధిత సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జూన్ 03 నుండి జూన్ 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. భూ సమస్యలు ఉంటే సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. ఉదయం 9,గంటల నుంచి సాయంత్రం అన్ని దరఖాస్తులు స్వీకరించేంత వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతుల భూ సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఫారాల స్వీకరణ నుండి ఆన్లైన్ నమోదు వరకు ప్రతి దశలో బాధ్యతతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో జరిగే భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ అలివేలు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ తహసీల్దార్,డాక్యుమెంట్ రైటర్

### - లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఇంచార్జి తాహసీల్దార్, డాక్యుమెంట్ రైటర్

**అక్షర వేదం/రాయికల్ జూన్ 03:** జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలంలోని సింగర్ రావు పేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు...రాయికల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా 10వేల రూపాయల లంచం తీసుకుంటూ ఇన్చార్జి తహసీల్దార్ జె.గణేష్ తో పాటుగా ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ ఎండీ ముజాఫర్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడినట్లు ఏసిబి డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని సింగర్ రావు పేట గ్రామానికి చెందిన వ్యవసాయ భూమి సర్వేనెంబర్ 991/5/1/2 లో 1.025 భూమి పట్టా మార్పిడి విషయంలో బాధితుడిని 15వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.గురువారం సాయంత్రం రాయికల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల బృందం దాడులు నిర్వహించి తహసీల్దార్ తో పాటుగా మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ ను అదుపులోకి తీసుకొని కరీంనగర్ లోని ఏసిబి ప్రత్యేక న్యాయ స్థానంలో హాజరు పరిచి,కేసు దర్యాప్తు కోసం తదుపరి రిమాండ్ కు తరలించనున్నట్లు ఏసిబి డిఎస్పీ వెల్లడించారు.ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో ప్రజలు అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నందు,వాట్సప్ 9440446106 ద్వారా సంప్రదించాలని,బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డిఎస్పీ తెలిపారు.

## భక్తులతో కిక్కిరిసిన వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయం



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 3:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మం డలం వెల్లుల్ల దేవాదాయ ధర్మాదా య శాఖ ఎల్లమ్మ దేవాలయం లో దేవాదాయ శాఖ ఆధీనంలో నిన్న టి రోజున వివిధ సేవ టికెట్స్ ద్వా రా వచ్చిన ఆదాయము 93,950, వచ్చినది, అమ్మవారి హుండీలు లెక్కించగా మిశ్రమ వెండి 8 గ్రాము లు వచ్చినది ఆదాయము 21,416 వచ్చినది మొత్తము ఆదాయము 1,15,366 ఒక లక్ష పదిహేను వే యిల మూడు వందల ఆరువై ఆ రు రూపాయలు వచ్చినది ఈ కా ర్యక్రమంలో దేవాదాయ శాఖ కా ర్యనిర్వహణ అధికారి ముద్దం విక్ర మ్ పర్యవేక్షణలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సి బ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ్, మేత రాజాం,పాల్గొన్నారు మరి యు మెట్ పల్లి పోలీస్ శాఖ వారు భక్తులకు ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య రాకుండా పర్యవేక్షణ చేసి నారు అమ్మవారికి మొక్కులు చె ల్లించుకోవడం కోసం అధిక సంఖ్య లో భక్తులు పాల్గొని మొక్కులు చె ల్లించుకున్నారు భక్తులకు ఏ లాంటి ఇబ్బంది లేకుండా దేవాలయం ని ర్వాహణ చేయనైనది అని దేవాల య కార్యనిర్వహణ అధికారి కే. కాంత రెడ్డి తెలిపినారు.

## అధికారుల నిర్లక్ష్య పనితీరు

**అక్షర వేదం/మంథని:జూన్3:** మంథని మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బోయిన్ పేట్ లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది.బోయిన్ పేట్ కు ప్రధాన రహదారిలా ఉన్న రెండు రోడ్లకు కలిపి ఉన్న రహదారిని గత సంవత్సర కాలంగా నత్తనడకన పనులు చేస్తూ,రెండు నెలల క్రితం కంకర వేసి వదిలేసి ఇప్పటి వరకు పర్యవేక్షించిన అధికారి లేడు.ఇటీవల కురుస్తున్న వర్షాలకు కంకర కొట్టుకపోయి, గుంతలు పడి నీళ్ళు నిలిచిపోతూ వాహనాలు వెళ్ళలేనిస్థితిలో ఉండి కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితి వచ్చిందని,ఇప్పటికైనా అధికారుల్లో చలనం వచ్చి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని మంథని పట్టణమత్స్యశాఖ అధ్యక్షులు పోతర వేణి క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు..



# నగర అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి...

### • రోడ్డు విస్తరణ నిర్మాణంలో నిబద్ధతతో పనిచేయాలి స్థానిక పరిశ్రమలు సహకరించాలి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపు





**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 03:** పేద ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఎన్టిపిసి మిలీనియం హాల్ లో మంగళవారం రామగుండం నగర పాలక సంస్థతో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. వీటన్నిటినీ ప్రజల్లోకి తీసుకువెళ్ళి వివరించాల్సిన భాద్యత క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న మున్సిపల్ వార్డు అధికారులు తీసుకోవాలని అన్నారు. అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు దక్కేలా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని వార్డు అధికారులకు సూచించారు. అధికారుల పని తీరుతో ప్రభుత్వ ప్రతిష్టలు పెరుగుతాయని అన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలతో ప్రజల ఆరోగ్యం, నగర సౌందర్యం ముడిపడి ఉన్నందున ఎలాంటి లోటు పాట్లు లేకుండా పటిష్టంగా పారిశుధ్య సేవలు అందించాలని అన్నారు. నగర పాలక సంస్థలో అవసరమైన పారిశుధ్య సిబ్బంది, వాహనాలు అందుబాటులో ఉన్నందున నిబద్ధత తో పని చేసి నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. చీకట్లో అవాంఛనీయ సంఘటనలు నియంత్రించడానికి వీధి దీపాలన్నీ వెలిగేలా చూడాలని అన్నారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలని వీధి దీపాల నిర్వాహక సిబ్బందిని ఆదేశించారు. ప్రతి అభివృద్ధి పని నాణ్యతతో, సకాలంలో పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ పనుల్లో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు. రోడ్డు డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో బోగన్ విల్లా , పామ్ ట్రీ తదితర జాతులకు చెందిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రహరీ గోడల ప్రక్కన రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని ఎన్టిపిసి అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి, వాటి సంరక్షణా చర్యలు చేపట్టాలని అన్నారు. శాలపల్లి రోడ్డు విస్తరణకు సహకరించాలని ఎన్టిపిసి అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని రామగుండం ఎంఆర్ఓ ను ఆదేశించారు. గ్రామాల నుండి రాజీవ్ రహదారిలోకి ప్రవేశించే క్రమంలో తరచుగా ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో అవసరమమైన చోట్ల గ్రామ రహదారి పై స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులు, హెచ్ కె ఆర్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. లారీలు మెయిన్ రోడ్ల ప్రక్కన నిలపకుండా ఆటో నగర్ లోనే పార్కింగ్ చేసుకునేలా చూడాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రాజీవ్ రహదారి వెంబడి రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ టవర్లు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. మల్యాపూర్ శివారులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వీలుగా లోతట్టు ప్రాంతాన్ని మట్టితో పూడ్చి చదును చేయాలని సింగరేణి అధికారులను కోరారు. అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న ఎస్టిపి నిర్మాణ పనులను వేగిరం చేయాలని అన్నారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ వర్షాకాలంలో శాంతి నగర్ ప్రాంతం ముంపుకు గురి కాకుండా నాలా నిర్మాణం చేపట్టాలని ఆర్ఎఫ్ సిఎల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ పనులను అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ ఎమ్మెల్యే కు వివరించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడంలో ఉత్తమ పని తీరు కనబర్చిన వార్డు అధికారులకు, వివిధ విభాగాల అధికారులకు, సిబ్బందికి పురస్కారాలు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎసిపి లు ఎం. రమేష్, సి హెచ్ శ్రీనివాస్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్, ఎసిపి శ్రీహరి, రామగుండం తహశీల్దార్ దత్తు ప్రసాద్, ఎన్ టి పి సి అధికారులు మయాంక్, బాల సుబ్రహ్మణ్యన్, సూర్యనారాయణ, ప్రవీణ్ చౌదరి, సింగరేణి అధికారులు వసంత్ కుమార్, సునీత, ధనుంజయ్, సాంబశివ రావు, కుమార స్వామి, సత్యా రావు, ఎన్ పి డి సి ఎల్ . డి ఇ ప్రభాకర్ , ఎ డి ఇ లు వెంకటేశ్వర్లు , రమేష్ , డి ఎఫ్ ఓ శివయ్య , ఎఫ్ ఆర్ ఓ ఎం . వి . నాయక్ , ఆర్ %డ% బి అధికారులు జావీద్ , హెచ్ కె ఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల నేల ఎర్ర సూర్యుడు మునీర్..!

### • ఖనిలో ఈనెల 6న సంస్మరణ సభ విజయవంతం చేయండి




**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 03:** ఉత్తర తెలంగాణలోని బొగ్గుగని ప్రాంత ప్రజల పక్షాన జీవితాంతం పోరాడిన ఎర్ర సూర్యుడు మునీర్ అని అఖిలపక్ష నాయకులు కొనియాడారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... విద్యార్థి, యువజన నాయకుడిగా మునీర్ అలుపెరుగని పోరాటాలు చేసి అనేక సమస్యలు పరిష్కరించాడని వెల్లడించారు. ప్రభుత్వ నిర్బంధాల్ని ఎదుర్కొంటూ, ప్రజల కోసమే చివరి శ్వాస వరకు పోరాడిన గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన మునీర్ పై అనేక అక్రమ కేసులు నమోదు చేసి, తీవ్రమైన చిత్రహింసలు పెట్టినా, జైలు గోడలు ఆయనను భయపెట్టలేక పోయిందని వెల్లడించారు. కోల్ బెల్ట్ ప్రముఖ విలేకరిగా అనేక మానవీయ కథనాలు రాశాడని, భూమి పొరల్లోకి వెళ్లి నల్ల బంగారాన్ని వెలికి తీసే కార్మికుల కష్టాలను, కన్నీళ్లను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మానవతా వాదికి మరణం లేదని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించి సింగరేణి సకల జనుల సమ్మె విజయవంతానికి కార్మికులకు ఉద్యమ నాయకుడిగా నిలిచాడని గుర్తు చేశారు. ఈనెల 6నప్రముఖ జర్నలిస్ట్ ఎండి మునీర్ సంస్మరణ సభ ను గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూదరి కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కే.స్వామి, అక్షర ఫౌండేషన్, చేతన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు మాదాసి రామమూర్తి, మల్ల వఝల వంశీ సంయుక్తంగా వెల్లడించారు. కార్మికులు, కార్మిక నాయకులు, రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, దళిత, బహుజన, స్వచ్ఛంద సంస్థలు, సాంస్కృతిక, కళా సంఘాలకు చెందినవారు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు మాదాసి రామమూర్తి, ఐజేయు జాతీయ నాయకుడు ఎం.వంశీ, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూదరి కుమార్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నారాయణ, టీబీజీకేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పోలాడి శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు నరహరి, ఐఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, ఐ ఎఫ్ టి యు జాతీయ కార్యదర్శి కె విశ్వనాథ్, టి యు సి ఐ రాష్ట్ర నాయకుడు తోకల రమేష్, సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ పులిమోహన్, అరసం రాష్ట్ర కార్యదర్శి ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి నాయకుడు రాజయ్య, మాల మహానాడు మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్, అంబేద్కర్ విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు ఎరుకల లక్ష్మయ్య, నాయకులు సత్యనారాయణ రెడ్డి, రాజమౌళి, పులిపాక శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే మా అభిమతం సంక్షేమమే మా నినాదం





**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి, జూన్ 3:** 11 ఏళ్ల ఏన్డీయే పాలనపై ఎంపీ డీకే అరుణ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ గద్వాల జిల్లా బీజేపీ కార్యాలయంలో 11 ఏళ్లలో మోదీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం అనే అంశంపై కార్యశాల ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ ఎంపీ.డీకే.అరుణ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యశాలపాల్గొన్న రాష్ట్ర నాయకులు.పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ స్నిగ్ధారెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు11ఏళ్ల మోదీ పాలనతో సాధించిన విజయాలు,ఘనతలపై ఈనెల 4 నుంచి 25వరకు చేపట్టబోయే కార్యాచరణపై డీకే.అరుణమ్మ దిశానిర్దేశం కామెంట్స్ 11 ఏళ్ల మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాద్యత కార్యకర్తలతే దేశంలో గత 60 ఏళ్లుగా జరగని ఎన్నో అభివృద్ధి పనులు ఈ 11 ఏళ్లలో చేసి చూపిన ఘన ప్రధాని మోదీదే సాహసోపేత నిర్ణయాలు ఒక 370 ఆర్టికల్ రద్దు,త్రిబుల్ తలాఖ్ రద్దు,వక్ఫ్ సవరణ చట్టం,అయోధ్య రామ మందిర నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని సాహొసపేత నిర్ణయాలు ఎన్నో ఉన్నాయి.ఓర్వలేకే విమర్శలు ఈ 11 ఏళ్ల మోదీ పాలనలో భారత్ ప్రపంచదేశాలలో అగ్రగామిగా పురోభివృద్ధి సాధిస్తోంది అది చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు ఈ దేశంలో ప్రధాని మోదీని మించిన బలమైన నాయకత్వం లేనే లేదు కులగనన విషయంలో కాంగ్రెస్ మా క్రెడిట్ అని చెప్పుకోవడం సిగ్గుచేటు ట్రంప్ తన పంపు తానే కొట్టుకోవడానికే సరిపోతాడు.ఈ దేశానికి బలమైన నాయకుడు మోదీ తప్ప మరెవ్వరు లేరు సిగ్గు చేటు పెహల్గం దాడిని ప్రపంచమే మెచ్చుకుంటుంటే కాంగ్రెస్ విమర్శించడం సిగ్గు చేటు ట్రంప్ చెప్తే యుద్ధం ఆపేసారంట అనడం సరికాదు పాకిస్తాన్ పై మన యుద్ధం చేయనేలేదు,కేవలం ఉగ్రవాద స్తావారాలపై దాడి చేసామంతే 370 ఆర్టికల్ రద్దు తర్వాత కాశ్మీర్లో అలాంటి పరిస్థితులు లేవు కాశ్మీర్లో పర్యాటక అభివృద్ధి రేటయింపు అయ్యింది. భారత్ దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొన్ని దేశాలు కుట్రలు పన్నుతున్నాయి కార్యాచరణ ఇలాదేశంలో 11 మోదీ పాలనపై కేంద్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాస్థాయిలో విస్తృత ప్రచారం 6న అన్ని మండలాల్లో ఒకేస్థాయి కార్యశాలు జూన్ 9న జిల్లా స్థాయిలో ప్రెస్ మీట్10, 11 తేదీలో నియోజకవర్గాలలో ప్రెస్ కాన్ఫరెన్స్ ఆతర్వాత రోజు జిల్లా స్థాయిలో ప్రొఫెషన్ మీట్స్ , మేధావుల సదస్సులు నిర్వహించాలి ప్రతి మండలంలో వికసిత్ భారత్ సంకల్ప్ సభ నిర్వహించాలి, వికసిత్ భారత్ సంకల్ప్ సభ నిర్వహించాలి గ్రామ, నగరం, పంచాయతి పరిధిలలో రచ్చ బండలు నిర్వహించాలి.జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ స్థాయిలో మోదీ 11 ఏల్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ఎగ్జిబిషన్లు నిర్వహించాలి మై గవర్నమెంట్ ఆప్ లో ఈ ప్రోగ్రామ్స్ అన్నింటిని అప్ లోడ్ చేయాలి,చేయించాలి. ఆయుష్మాన్ భారత్ యోజనలో వయో వృద్దుల వివరాలు నమోదు చేయించాలి జిల్లా,నియెజకవర్గ స్థాయిలలో డిజిటల్ కాంపిటేషన్స్ నిర్వహించాలి.

# పెద్ద ధన్వాడలో,ఇథనాల్ ఫ్యాక్టరీ పెట్టుట విరమించుకోవాలి

- రాత్రి సమయంలో గ్రామంలో కంటైనర్లు దింపడం సరికాదు, ప్రజల అనుమతి లేకుండా గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి వీలు లేదు
- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్
- త్వరలో ప్రజా సంఘాలు,అఖిలపక్ష కమిటీతో,పాటు కార్యాచరణ



**అక్షర వేదం/రాజోలి/అలంపూర్ జూన్ 03:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా,రాజోలి, మండలం పెద్ద దన్వాడ గ్రామంలో ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమైన ఇథనాల్ ఫ్యాక్టరీని పెట్టుట విర మించుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ కోరారు.అర్ధరాత్రి,తెల్లవారుజామున ప్రజలంతా గాఢ నిద్రలో ఉండగా దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కంటైనర్లు,టిప్పర్లు, హిటాచీ,లను ప్రైవేటు సైన్యంతో పెద్ద ధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకురావడం అన్యాయమని,గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజలైన మేము క్యాన్సర్ కారకాలు,విషాన్ని పెట్టే ఫ్యాక్టరీని నిర్మించవద్దని పలు రకాల నిరసన నిరహార దీక్షలు కొనసాగించిన,పలువురు నాయకుల అండ దండలతో గ్రామ ప్రజలు నమ్మి దీక్షలు విరమించారని ఫ్యాక్టరీ పనులు బంద్ చేయించే బాధ్యత తనదేనని భరోసా ఇవ్వడంతో మేమంతా 12,గ్రామ ప్రజలను నమ్మించి ఇలా చేయడం ఏంటని ఆయా గ్రామా ప్రజలు వాపోతున్నారు.అర్ధరాత్రి ప్రజలు గాఢ నిద్రలో ఉండగా,కంటైనర్లు దింపడం సరికాదని,ప్రజలందరూ ఏకతాటి పైకి వచ్చి,శాంతియుత పద్ధతుల్లో పోరాడుతున్న సమయంలో గ్రామ ప్రజలపై దాడి చేసేందుకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేటు సైన్యంతో మోహరించడం ఫ్యాక్టరీ యాజమాన్యం పునుకోవడం సరికదాని అన్నారు. ప్రజల సహనాన్ని పరీక్షించడం దీనికి సంకేతం కాదని,ఇది మరో దిలావార్ పూర్,లగచర్ల కావాలని ఫ్యాక్టరీ యాజమాన్యం కుట్ర చేస్తోందనీ, శాంతియుత,పద్ధతుల్లో ఆందోళన చేస్తున్న ప్రజల పైకి మందిమార్బలం,గుండాలతో రావడం అంటే ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనే కుట్ర కూడా ఇందులో దాగి ఉన్నట్టు అర్థమవుతోంది. కాబట్టి ప్రజా ప్రతినిధులు,అధికారులు,జిల్లా యంత్రాంగం, ఉద్యమం ఆగదని,ఫ్యాక్టరీ ఇక్కడినుంచి వెళ్ళిపోయే వరకు వెనక్కి తగ్గేదే లేదని సమిష్టిగా తెలియజేస్తున్నాం.తీసుకువచ్చిన యంత్రాలు,కంటైనర్లను తిరిగి వెనక్కి పంపాలని డిమాండ్ చేశారు.అదే విధంగా త్వరలో ప్రజా సంఘాల తోటి అఖిలపక్ష కమిటీతో మాట్లాడి త్వరలో కార్యచరణ ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బలిగెర ప్రతాప్,గట్టు మండల అధ్యక్షుడు బల్గేరా మోజేష్,పుట్ట ప్రసాద్,భీమేష్,రవిలు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేసిన జువ్వాడి

- పేదవారి సొంతింటి కల నెరవే ర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- పేద ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం కృషి చేస్తుంది
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 3:**మెట్ పల్లి మండలం బండలింగా పూర్ మరియు జగ్గాసాగర్ గ్రామంలో మంగ ళవారం కాంగ్రెస్ పార్టీ ప్ర భుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిర మ్మ కమిటీ మెంబర్లతో కలిసి కోరుట్ల ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జు వ్వాడి నర్సింగ్ రావు అర్హులైన లబ్ధిదా రులకు పట్టాలు పంపిణీ చేయడం జ రిగింది.అనంతరం ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షే మం కోసం అనునిత్యం కృషి చే స్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహ కారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అన్నారు. అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చే యడం జరుగుతుందన్నారు గత బిఆర్ ఎ స్ ప్రభుత్వం10 సంవత్సరాలలో అధి కారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇం డ్లను కూడా మంజూరు చేయలేక పో యిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏ ర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే సుమారు ఒక గ్రామానికి జనాభా ప్రాతి పదిక న అర్హులైన వారందరికీ ఇందిర మ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రా లు అందజేయడం జరుగుతుందన్నారు. అ లాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులం దరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బి య్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగి స్తుందన్నారు.

# సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్..

- తంగళ్లపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ

**తంగళ్లపల్లి, జూన్ 03 (అక్షర వేదం) :** నిరుపేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తంగళ్లపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. నర్సింహులపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి లబ్ధిదారుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తోందని, నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పనులను వేగవంతం చేసి ఇందిరమ్మ ఇంటి కలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూముల పేరిట దోపిడీకి తెరలేపారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అటువంటి వాటికి తావు లేదని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ఈ సందర్భంగా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ళ ప్యాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పర్శరాములు, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మల్లేశం యాదవ్, కటకం రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తిరుపతి, కిషన్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్ జన్మదిన వేడుకలు

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 3:** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్య క్షులు బూరం సంజీవ్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా ని ర్వహించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్ పుట్టినరోజు సంద ర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆ ధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనం తరం ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శాలువాతో ఘనం గా సన్మానించి కేక్ కటింగ్ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా ప్రధాన కా ర్యదర్శి మొహమ్మద్ అజీమ్ ,ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు దాసం కి షన్ ,ఉపాధ్యక్షులు జంగం విజ య్,సాజిద్ పాషా,కోశాధికారి ఎస్. కె మక్సుద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ , ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్, పొన గానీ మహేందర్,కుర్ర రాజేందర్ , బాసెట్టి హరీష్, ముత్యాల రమేష్ , కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్య క్షుడు కుతుబుద్దీన్ పాష, బంటు పేట అంబేద్కర్ సంఘం అధ్యక్షు లు బిట్లు కార్తీక్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్, కంఠం భరత్ ,గడ్డం మల్లేష్ , కోట రాజేందర్, చిట్యాల అరుణ్, అభు జర్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఆణిముత్యం జయరాజ్..!

- ఆత్మీయంగా జయరాజ్‌ను సన్మానించిన సిఎండీ





**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 03:** ప్రజాకవి, ప్రకృతి కవి, సినీ గేయ రచయిత, కాళోజీ అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమనేత జయరాజ్ కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు సింగరేణికి గర్వకారణమని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన జయరాజ్ ఆత్మీయ అభినందన సభలో ఆయన పాల్గోన్నారు. సింగరేణి ఆణిముత్యం, ప్రజాకవి, ప్రకృతి కవి, సినీ గేయ రచయిత, కాళోజీ అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమనేత జయరాజ్ హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారులకు నగదు బహుమతిని అందించే కార్యక్రమం లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా కోటి రూపాయల నగదు అందుకున్న సందర్భంగా సింగరేణి సంస్థ ఛైర్మన్ , మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో జయరాజ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ,మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. ప్రజాకవి జయ రాజు హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో నిర్వహించిన కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారులకు అందించిన నగదు బహుమతి కి ఎంపిక కావటం సింగరేణీయులందరికీ గర్వకారణమని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది మంది కళాకారుల జాబితాలో జయరాజ్ కు చోటు దక్కడం సింగరేణీయులందరికీ లభించిన గౌరవమన్నారు. జయరాజ్ సింగరేణిలో ఫిట్టర్ గా ఉద్యోగంలో నియామకమై, సింగరేణి కార్మికుల సమస్యలపరిష్కారం కోసం నెలరోజులు చేసిన సమ్మెతో పాల్గొన్నాడని, ఎవరు ప్రలోభ పెట్టినా జయరాజ్ తన పంథా వీడలేదని తెలిపారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. సింగరేణి అందించిన సహకారం, ప్రోత్సాహం వల్లే తాను కవిగా, ఉద్యమ కారుడిగా ఉన్నత స్థాయికి చేరుకోగలిగానని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్.డి.ఎం.సుభాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో విశిష్ఠ అతిధులుగా సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, కే.వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి, జిఎం(వెల్ఫేర్) , సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఈఈ సెల్ హెచ్ఓడి , సింగరేణి సూపర్ బజార్ ఎండి ఏజీఎం మురళీధర్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# జనం కోసం... తపించే నేత హరీష్ రావు

- బెజ్జంకిలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు
- టపాసులు పేల్చి,సీట్లు పంపిణీ

**అక్షర వేదం/కరీంనగర్:** బెజ్జంకి మండలకేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.టపాసులు కాల్చి, సీట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ హరీష్ రావు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,భవిష్యత్ లో మరిన్ని పదవులు చేపట్టాలని, బీఆర్ఎస్ పార్టీకి విస్తృత సేవలు అందించాలని ఆకాంక్షించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పయనిస్తూ జనం కోసం పరితపిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో చెరగని ముద్ర వేస్తూ అనునిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులు హరీష్ రావు అని , నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి మొక్కవోని పట్టుదల దీక్షతో లక్షల ఎకరాలకు నీరందించేలా భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పనలో ముందుండి నడచి తెలంగాణ సస్యశ్యామలం కావడంలో ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకే ఉచిత కుట్టు శిక్షణ శిబిరం..

- రాణి రుద్రమ దేవి కుట్టు శిక్షణ కేంద్ర నిర్వాహకులు కటుకు ప్రవీణ్



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 03:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రాణి రుద్రమ దేవి కుట్టు శిక్షణ కేంద్ర నిర్వాహకులు కటుకు ప్రవీణ్ తెలిపారు. రామగుండం 13వ డివిజన్ లో రాణి రుద్రమదేవి ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రంలో 45 రోజుల ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. మంగళవారం ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహిళాభివృద్ధికి ఆర్థికత చేకూరితే మరింత ముందుకెళ్లే అవకాశం ఉందని, ఇందుకు నా వంతు సహాయంగా ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు 60మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణాలో ఇప్పించడం జరిగిందనీ తెలిపారు. ఈ శిక్షణలో మేము ఎంతగానో నేర్చుకొని మా వంతు సహాయంగా మేము ఆర్థికంగా ముందుకెళ్తామని మహిళా మణులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉచిత అబాకాస్ క్లాసులను కూడా స్టార్ట్ చేశామని, అబాకాస్ క్లాసుల ద్వారా పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని భావిస్తూ కటుకు ప్రవీణ్ ఇంత మంచి కార్యక్రమాలకు పూనుకున్నారని పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. భరోసా స్వచ్ఛంద సంస్థ ఫౌండేషన్ అధినేత నసీమా బేగం, శిక్షకురాలు రేష్మ, అధిక సంఖ్యలో బస్తీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# అనుమతులులేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**అక్షర వేదం/పెద్దపల్లి: జూన్ 3:** ప్రభుత్వ అనుమతులు,ఎలాంటి నియమ,నిబంధనలు పాటించకుండా ప్రారంభించిన లక్ష్ ఇంటర్నేషనల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి మాధవికి,జిల్లా కలెక్టర్ కు ఏబివిపి ఆధ్వర్యంలో మంగళవారం వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. విద్యాశాఖ నుండి అనుమతులు పొందని పాఠశాల విస్తృత ప్రచారం చేయడం పెద్దపల్లిలో చర్చనీయాంశమైందని విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా రెండు పేర్లతో పాఠశాలను ఏర్పాటు చేసి అడ్మిషన్లు చేస్తున్నారని వారు ఆరోపించారు..






## నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు

**అక్షర వేదం/హైదరాబాద్:జూన్ 3:** తెలంగాణ రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ధ్యేయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారంనానక్ రామ్ గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో యూఎస్ కు చెందిన ఎవర్జెంట్ టెక్నాలజీస్ గ్లోబల్ వాల్యూ సెంటర్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏడాదిన్నర వ్యవధిలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఏఐ,మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు హబ్ గా తెలంగాణ ను మార్చేందుకు ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఏఐ రాజధానిగా హైదరాబాద్ ను మార్చాలనే సంకల్పంతోనే ఫ్యూచర్ సిటీలో ప్రత్యేకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్నామన్నారు.

## తెలంగాణలో అమరవీరులంతా బీసీ, ఎస్సీ, ఎస్టీలు

**- అధికారంలోకి వచ్చింది అగ్రకుల వర్ణాలు**



**అక్షర వేదం/భూపాలపల్లి, మే 3:** జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ, అమరవీరుల స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీసీ, ఎస్సి, ఎస్ టీ జేఏసీ కన్వీనర్ కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన యుద్ధంలో రెడ్డి రావులకు అమృత అధికారం వస్తే బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు విషాంధకారం లభించింది. ఈ అశుభ సందర్భంలో తెలంగాణ అమరవీరుల స్థూపాలపై "తెలంగాణలో బలైపోయిన అమరవీరులంతా బీసీ ఎస్సీ ఎస్టీ" లు " అధికారంలోకి వచ్చిందంత అగ్రకుల వారు" అనే రెండు లైన్లు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అమరవీరుల స్తూపం వద్ద రాయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా బీసీ, ఎస్సీ, ఎస్టీ, సమాజం మేల్కొని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీలో అంతర్భాగమై 93 శాతం ఉండేటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ,ల రాజ్యాన్ని సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసగాని దేవేందర్ గౌడ్ ,హాబీబ్ పాషా కండే రవి, పుల్ల అశోక్, పర్ల పెల్లి కుమార్ ,నేరెళ్ల రమేష్ ,కోరళ్ళ శ్యామ్, రవీందర్ బోయిని ప్రసాద్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదం తెలుసుకొని స్పందించిన వంశీ కృష్ణ



**అక్షర వేదం/కాటారం, మే 3:** మండలం గంగారం ఎస్సీ కాలనీలో జరిగిన తీవ్ర రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు తనిఖీ చేశారు. ప్రమాద స్థలానికి చేరుకున్న ఎంపీ అక్కడి బాధితులను పరామర్శించి, ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఎంపీ , వెంటనే జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కి ఫోన్ చేసి అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఘటన జరిగి గంటలు గడుస్తున్నా పోలీసులు స్పందించకపోవడం బాధాకరం. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన నిందితుడిని కస్టడీలోకి తీసుకుని ఏం జరుగుతుంది అన్న విషయం తెలియాల్సి ఉంది. ఎస్సీ కాలనీలో నివసించే ప్రజలు తమ ఆవేదనని ఎంపీకి వ్యక్తం చేశారు. మేము దళితులమనే చిన్న చూపు వల్లే పోలీసులు స్పందించడంలేదని భావిస్తున్నాం, అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై మృతదేహం ఉండి కూడా పోలీసులు అక్కడికి రాకపోవడాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఎంపీ ప్రజలకు హామీ ఇస్తూ ఈ ఘటనలో బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాను. నిందితుడిని అరెస్టు చేయించేందుకు పోలీసులపై ఒత్తిడి తెస్తాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండాచర్యలు తీసుకోవాల్సినబాధ్యతను వహిస్తాను, అని చెప్పారు.

# సింగరేణి భవిష్యత్‌కు బంగారు బాటలు వేద్దాం..

**• అన్ని ఏరియాల్లోనూ నూతన గనుల సాధనకు ముమ్మర ప్రయత్నాలు: సిఎండీ**



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్03:** సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రతీ ఏరియా జీఎం ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఉత్పత్తి, నాణ్యత, బొగ్గు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చైర్మన్ అండ్ బలరాం ఆదేశించారు. ఉద్యోగుల, అధికారుల పని గంటలపై, క్రమశిక్షణపై శ్రద్ధ వహించాలిప్రాజెక్టులను త్వరితగతిన ప్రారంభించేందుకు అటవీ, ఇతర అనుమతులు సత్వరమే సాధించుకోవాలిఆయా ఏరియాల ప్రస్తుత , భవిష్యత్ ప్రాజెక్టులపై జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ సుదీర్ఘ సమీక్షకంపెనీ తొలిసారిగా కొత్తగూడెం ప్రధాన కార్యాలయం నుంచి మంగళవారం ఒక్కో జీఎంతో ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. సింగరేణి సంస్థలోని 12ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్ లో చేపట్టబోయే గనుల సాధన కు అవలంబించాల్సిన కార్యాచరణపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమీక్షలు నిర్వహిస్తూ అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధచేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ ఉద్యోగులందరినీ కలుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో, అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులతో, ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ... మంగళవారం ఏరియా జీఎంలతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు. ఏరియా జీఎంలతో తొలిసారిగా సుదీర్ఘంగా 10 గంటల పాటు ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులో ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు. బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొగ్గు నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్ ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం కూడా ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధనలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు. భూ గర్భ గనుల్లోనూ నష్టాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాంతిఖని, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టులో నష్టాల నివారణకు ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. నైనీ లో బొగ్గు ఉత్పత్తి పై ఈ సందర్భంగా సమీక్షించారు. బొగ్గు రవాణాను సాఫీగా చేయాలన్నారు. నాణ్యత పెంపుదల చర్యలో భాగంగా సత్తుపల్లి వద్ద ఒక కోల్ వాషెరీ ఏర్పాటుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారంతో పేదల్లో ఆత్మగౌరవం పెంపు

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**అక్షర వేదం/మానకొండూరు:** సొంతింటి కలను సాకారం చేయడం ద్వారా సమాజంలో నిరుపేదల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డిపల్లిలోని మాతా అన్నపూర్ణేశ్వర ఫంక్షన్ హాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నిరుపేదల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. నిరుపేద ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్లు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న సోయి గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట నిరుపేదలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని, లేనిపక్షంలో వాటిని రద్దు చేసి ఇతరులకు ఇవ్వాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు పరుస్తున్నదన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, రైతు భరోసాతోపాటు సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నదన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వనున్నదని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏది చేసిన పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఇక నుంచి భూముల క్రయ విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 7 వేల లైసెన్సెడ్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా, స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఇల్లంతకుంట తహసిల్దార్ ఫారూఖ్, ఇల్లంతకుంట మండల అభివృద్ధి అధికారి శశికళ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు వెంకటరమణారెడ్డి గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఆకుల సత్యం, ఎల్లందుల ప్రసాద్, వెలిచాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# దున్నుకునే వాళ్ళకి అన్ని హక్కులు కల్పించాలి

**• భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్, 3 :** మంగళవారం గణపురం మండలం బుద్దారం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యపై దరఖాస్తులు ఇవ్వాలని ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా తహసీల్దార్ విచారణ నిర్వహించి పట్టా జారీ చేస్తారని తెలిపారు. తహసీల్దార్ పనిచేయకపోతే, ఆర్డిఓకు, కలెక్టర్ పిర్యాదు చేయొచ్చని, వీళ్లు కూడా పరిష్కరించకపోతే ప్రభుత్వం ఉచిత సేవలతో ల్యాండ్ ట్రిబ్యునల్ కు వెళ్లడానికి భూ భారతి చట్టంలో అవకాశం కల్పించామని అన్నారు. ప్రజలు ఇతరులకు సమాచారం అందించి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. భూ భారతిలో పట్టాలు ఇచ్చి హక్కులు కల్పిస్తా మని తెలిపారు. ప్రజలు భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సర్వే నెంబర్ లో రెండెకరాల భూమి ఉంటే ఒక ఎకరం మాత్రమే నమోదు జరిగిందని మిగతాది సర్వే నంబర్లు నమోదుగాక రైతుల ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మనభూమి వేరొకళ్ళు దున్నుకుంటుంటే ఎవరికి చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందని ఇబ్బందులు పెట్టే పరిస్థితి ఏర్పడిందని అలాంటి అలాంటి సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వం తెచ్చిన ధరణిని రద్దు చేసి భూ మాత చట్టం తెచ్చినట్లు తెలిపారు. ధరణి సమస్యలు పరిష్కరించాలని ఏ రెవెన్యూ అధికారి దగ్గరికి వెళ్లినా పరిష్కరించలేక అనేక ప్రజలు అవస్థలు పడ్డారని అలాంటి పరిస్థితులలో రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన విధంగా ధరణి రద్దు చేసి ప్రజలకు ఉపయోగపడే పారదర్శకమైన భూ భారతి చట్టం తీసుకొస్తామని ప్రకటించారని, ప్రకటించిన ప్రకారం శాసన సభ ఆమోదం ద్వారా ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వివరించారు.కన్నతల్లి లాంటి భూమికి పట్టాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని అలాంటి భూమిని ఈరోజు చుట్టుపక్కల రైతులతో విచారణ నిర్వహించి భూమి మోకాలో ఎవరు ఉన్నారని తెలుసుకొని ఆ భూమికి పట్టాలు చేసే అధికారం ప్రభుత్వం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఒక రూపాయి లంచం లేకుండా ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా పారదర్శకంగా పట్టాలిచ్చే కార్యక్రమం భూభారతి చట్టం ద్వారా చేపడుతున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకుని పట్టా పాసు పుస్తకాలు తీసుకొని రైతు భరోసా, రైతు బీమా, బ్యాంకు రుణాలు పొందాలని ఆయన సూచించారు. విక్రయించుకోవటానికి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి గ్రామ పాలన అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారాం గ్రామ సభలు జరుగుతాయని స్పష్టం చేశారు. జూన్ 3 నుంచి 20 తేది వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని అన్నారు. రెవెన్యూ అధికారులు షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాలకు వస్తారని భూ భారతి రెవెన్యూ సందస్సులలో సమస్యలపై ప్రజలు దరఖాస్తులు పూర్తి చేసి ఇవ్వాలని ఆయన సూచించారు. వచ్చిన దరఖాస్తులు ఆధారంగా పహాని, రెవెన్యూ మ్యాప్ లో పరిశీలిస్తారని ఆయన తెలిపారు. భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వారి యొక్క సమస్యలకు సంబంధించినటువంటి విజ్ఞాపనలు అందజేయాలన్నారు. విచారణ తదుపరి సమస్యలు పరిష్కారానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 20 తేది వరకు అన్ని గ్రామాలలో సదస్సులు నిర్వహించి దరఖాస్తుల స్వీకరిస్తామని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, సింగిల్ విండో అధ్యక్షులు కుమార్ యాదవ్, డిసిఎమ్మెస్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖని అధికారులని అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్

**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 3:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన. ముందస్తు జాగ్రత్తలపై వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతి రాజ్, డిఆర్డీఓ, విద్యా, ఆర్ డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల అధికారులు, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, జాగ్రత్తలను గురించి వివరించారు. వ్యాధి. ప్రబలిన తదుపరి చికిత్సలు చేయడం కంటే వ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యలు చాలా ముఖ్యమని తెలిపారు. వానాకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఎప్పటికప్పుడు అన్ని.పరీక్షలు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో అన్ని వ్యాధులను



అరికట్టవచ్చని ఇందుకు గాను ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబం తప్పని సరి డ్రై డే పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ వల్ల దోమలు వ్యాప్తి జరుగుతుందని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేసి దోమలు ప్రభల కుండా అరికట్టాలని తెలిపారు. దోమలు వ్యాప్తి జరగకుండా ఫాగింగ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ప్రాంతాల్లో మురుగునీరు నిల్వలు, వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు వ్యక్తి గత పరిశుభ్రత అలాగే వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు, అంగన్వాడీ. కేంద్రాల చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు. ప్రబలిన గ్రామాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఇంటింటి సర్వే చేసి వైద్య సేవలు అందించి వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాపిడ్ టీములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సురక్షిత. మంచినీటి సరఫరా అత్యంత ముఖ్యమని ముందిగానే కుళాయిలు, మంచినీటి వైపు లైన్లు లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. మంచినీటి ట్యాంకులు ప్రతి 10 రోజులకు ఒకసారి పరిశుభ్రం చేయాలని, మంచినీటిని క్లోరిన్ వేయాలని తెలిపారు. డిఆర్డీఓ, మెప్మా అధికారులు మహిళా సంఘాల సమావేశాల్లో వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గతంలో జ్వరాలు ప్రబలిన ప్రాంతాలను హాట్ స్పాట్ గా గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధులు ప్రబల కుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా నవీన్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాలకృష్ణ, బిసి సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలో జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**అక్షర వేదం/గోదావరిఖని: జూన్03:** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖనిలోని సింగరేణి ఇన్నిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో నూతనంగా 15 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన జిమ్ ను మంగళవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విద్యార్థులతో ముచ్చటించారు. వారి విద్యా, వసతి, ఆరోగ్య సంబంధిత సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు ఇవ్వనుందని, కళాశాలలో మరింత ఆధునిక వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,



విద్యార్థులు మంచి ఫిజికల్, మెంటల్ హెల్త్ కోసం అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీరు బాగా చదివి ఉన్నతస్థాయిలో ఎదగాలి. ఇదే మా ఆశయమని, విద్యారంగ అభివృద్ధే మన భవిష్యత్ శక్తికి ఆధారం అని తెలిపారు. కాలేజీలో విద్యార్థుల కోసం ఇలాంటి వసతుల అందుబాటులోకి రావడం ఆనందదాయకమని పేర్కొంటూ, విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని రంగాలలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ రాజు, కళాశాల ప్రొఫెసర్లు, అధ్యాపకులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గోన్నారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు





- పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు
- పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే నాగరాజు
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి

**అక్షర వేదం/హన్మకొండ, జూన్ 3:** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హాసన్పర్తి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల సుమారు 200 లబ్ధిదారులకు నేడు ఎర్రగట్టు గుట్ట KLN ఫంక్షన్ హాల్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ తరుపున రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను ఎమ్మెల్యే నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారని, గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ.. నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని.. గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని.. కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు మహిళా సంఘాల ద్వారా అప్పు ఇప్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బ్యాంకు ఖాతాలు లేనట్లయితే తన సొంత ఖర్చులతో బ్యాంకు ఖాతాను తీసి ఇచ్చే విధంగా తోడ్పాటున అందిస్తానని పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల చెందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలనుకుంటున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అభినందనలు తెలిపారు. అలాగే లబ్ధిదారులు ఎవరు ఎవరి కాళ్ళు మొగాల్సిన అవసరం లేదు ఏ ప్రభుత్వం ఏర్పడ్డ ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యత వారి పైన ఉంటుంది కాబట్టి అమ్మలు అక్కలు అన్నలు ఎవరు కూడా ఎవరి కాళ్లు మొక్కకూడదని సీఎం రేవంత్ రెడ్డి గారిని ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆడబిడ్డలందరూ ఆశీర్వదించాలని నాగరాజు గారు కోరారు. గత ప్రభుత్వంలో హయాంలో పోలీస్ ఉద్యోగానికి ఎంపిక అయినా కూడా కొన్ని అనివార్య కారణాలవల్ల పోలీస్ శాఖ వారు తిరస్కరించగా గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక జీవో తీసుకొచ్చే విధంగా కృషిచేసి గడ్డం శ్రీకాంత్ కు ఉద్యోగం వచ్చే విధంగా కృషి చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారిని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. గత 10 బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారని విమర్శించారు. తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు మా నాయకుడు రేవంత్ రెడ్డి గారిని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత గారు తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు.., అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.




## భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి

### - డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి

**అక్షర వేదం/మల్దకల్ జూన్ 3:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని శేషం పల్లి గ్రామంలో మంగళవారం మల్దకల్ డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి భూభారతి రెవెన్యూ సదస్సులలో పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేశలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి స్పష్టం చేశారు. ఇప్పటికే మండలంలో శేషంపల్లి, పాల్వాయి గ్రామంలో పైలెట్ ప్రతిపాదికన రెవిన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలించిన పూర్తి చేస్తామని అన్నారు. ఈనెల 3 నుంచి 20 తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రాణాలిక రూపొందించామని తెలిపారు. ప్రతిరోజు మండలంలో రెండు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్, తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురిమెళ్ళ,వెంకటాపురంలో భూ భారతి సదస్సులు

### - తహశీల్దార్ నాగరాజు

**అక్షర వేదం/బయ్యారం, జూన్ 3:** మండలంలోని గురిమెళ్ళ, వెంకటాపురం రెవిన్యూ గ్రామాలలో భూ భారతి చట్టం పై రెవెన్యూ సదస్సు మంగళవారం మండల తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులను అందజేసినట్లు తెలిపారు. గురిమల్ల రెవెన్యూ గ్రామం నుండి 42 రైతులు సాదా బైనమా, వారసత్వము, గతంలో పట్టా చేయాలని పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి భూమి హక్కు పత్రం కల్పించాలని దరఖాస్తులను అందించారని తెలిపారు. వెంకటాపురం రెవెన్యూ గ్రామం నుండి 9 దరఖాస్తులు అందిన ట్లు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో ఆర్.ఐ సందీప్,సిబ్బంది వెంకన్న, రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి అందజేసిన వినతి

**అక్షర వేదం/కరీంనగర్ జూన్ 03:** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది, ఈనెల 07 నుండి మూడు రోజుల జరుపుకునే బక్రీద్ పండుగను పురస్కరించుకొని నగరం మరియు జిల్లాలోని మూడు మున్సిపల్ లను, 14 మండలాల పరిధిలోని మస్జిద్, ఈద్గా, ఖబ్రస్థాన్ లను శానిటేషన్, వాటర్, కరెంట్ సౌకర్యం మరియు పరిసర ప్రాతలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, పశువులని ఖుర్బానీ ఇచ్చి నాకా వాటి కళాబేరాలు తరలించడానికి ట్రాక్టర్ సౌకర్యం, పోలీస్ బందోబస్తును, పశువులను సంత నుండి తీసుకోని వచ్చేటప్పుడు చెక్ పోస్టుల వద్ద వెటర్నరీ డాక్టర్ నుండి సర్టిఫికెట్ కావాలని కొందరు అసౌకర్యాలకు గురి చేస్తున్నారన్నారు,